క్లుప్తంగా

ఏకాగ్రత, నిరంతర సాధన విజయానికి సోపానాలు



గోపన్నపాలెం వ్యాయామ కళాశాలలో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ సోమశేఖర్

దెందులూరు: ఏ రంగంలోనైనా ఏకాగ్రత, నిరంతర సాధన, క్రమశిక్షణతోనే సత్ఫలితాలు లభిస్తాయని రాష్ట్రంలో ఏకైక ప్రభుత్వ వ్యాయామ విద్యాకళాశాల (గోపన్నపాలెం)లో విద్యనభ్యసించే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఏలూరు జిల్లా సమగ్ర శిక్ష డిప్యూటీ కలెక్టర్ బీ సోమశేఖర్ అన్నారు. గురువారం ప్రభుత్వ వ్యాయమ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్.నత్తానియేలు ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. డిప్యూటీ కలెక్టర్‌కు విద్యార్థులు, ప్రిన్సిపల్ ఘన స్వాగతం పలికారు. బాలుర విభాగంలో ప్రథమస్థానం సాధించిన మేజర్ ధ్యాన్‌చంద్ గ్రూపు, ద్వితీయ స్థానం సాధించిన మిల్కాసింగ్ హౌస్, బాలికల విభాగంలో ప్రథమ స్థానం సాధించిన సైనా నెహ్వాల్ హౌస్, ద్వితీయ స్థానం సాధించిన శృతి మందానా, హౌస్ కెప్టెన్లకు డిప్యూటీ కలెక్టర్ సోమశేఖర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నత్తానియేలు షీల్డ్, సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రాధాకృష్ణ, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మోర్ల సుబ్బారావు, సెక్రటరీలు బిందు, రోహిణి, మణికంఠ, ఇస్మాయేలు, డైరెక్టర్లు సాయిగణేష్, గంచి పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌పై శిక్షణ

దెందులూరు: నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునే విధానంపై అవగాహన పెంపొందించుకోవాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ బీ లావణ్య వేణి అన్నారు. గురువారం ఆర్వో కార్యాలయంలో దెందులూరు నియోజకవర్గంలోని 23 సెక్టార్ల ఆఫీసర్లకు పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునే విధానంపై రిటర్నింగ్ అధికారి శిక్షణ ఇచ్చారు. సెక్టార్ ఆఫీసర్లకు, హోం ఓటింగ్ 85 ప్లస్ ఓటర్లు, పీడబ్ల్యూడీ ఓటర్లకు సంబంధించి ఓల్డ్ డే మేనేజ్‌మెంట్ సిస్టమ్, మాక్ పోల్, పోలింగ్ ప్రారంభం, ప్రతి రెండు గంటలకొకసారి పోలింగ్ శాతాన్ని తెలియచేయడం, పోలింగ్ పూర్తి అయిన తరువాత చేయాల్సిన విధులను వివరించారు. 4 మండలాల తహసీల్దార్లు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

నేడు కొత్తగూడెం, ముప్పవరంలో ఎన్నికల ప్రచారం

దెందులూరు: కొత్తగూడెం, ముప్పవరం గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని తెలిపారు. సర్పంచ్ పరసా లక్ష్మీ సుజాత కనకరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), ఎంపీటీసీలు పులవర్తి వరమణి ఆధ్వర్యంలో కొత్తగూడెం, ముప్పవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్టు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు పాల్గొని విజయవంతం చేయాలని నాని కోరారు.

ఎమ్మెల్యే కొఠారు సోదరి ఎన్నికల ప్రచారం

దెందులూరు: రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌కు ఫ్యాన్ గుర్తుపై వేసి ఘన విజయం అందించాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సోదరి క్రొత్తపల్లి వెంకటలక్ష్మి అన్నారు. గురువారం చల్లచింతలపూడిలో ఆమె ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చల్లచింతలపూడి సర్పంచ్ బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ, రామారావుగూడెం సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, పెరుగ్గూడెం సర్పంచ్ యలమర్తి రేవతి రామకృష్ణ, సీతంపేట సర్పంచ్ పరసా లక్ష్మి సుజాత కనకరాజు, మేధినరావుపాలెం సర్పంచ్ ఎం. దుర్గాకుమారి రాజు, ఎంపీటీసీ పద్మావతి, మహిళా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కొబ్బరి లోడు వ్యాన్ బోల్తా

దెందులూరు: జాతీయ రహదారిపై దెందులూరు వద్ద గురువారం విజయవాడ వెళ్తున్న కొబ్బరికాయల లోడు వ్యాన్ వ్యాన్ బోల్తా పడింది. డ్రైవర్, క్లీనర్లు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. వ్యాన్ దూబచర్ల సమీపంలో లక్ష్మీనగర్ నుంచి విజయవాడ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

వలంటీర్ల రాజీనామా

ఏలూరు టౌన్: ఏలూరు 13వ డివిజన్ వెంకటాపురం-4 సచివాలయం పరిధిలోని 11 మంది వలంటీర్లు గురువారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. వారంతా ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నానిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని సాకారం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకంగా అమల్లోకి తెచ్చిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ప్రజలకు అత్యుత్తమ స్థాయిలో సేవలు అందించిందన్నారు. వలంటీర్లపై టీడీపీ, జనసేన నేతలు నీచమైన కుట్రలు చేస్తున్నారని వారికి ప్రజలే బుద్ధిచెప్పాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం నగర అధ్యక్షుడు నిడికొండ నరేంద్ర, పార్టీ నేతలు ఉన్నారు.

అట్టహాసంగా వాసుబాబు నామినేషన్

- వేలాది మంది అభిమానులు, పార్టీ శ్రేణుల ర్యాలీ
- నారాయణపురం రహదారిపై జన సంద్రం



ఉంగుటూరు: నాయకులతో కలిసి ఆర్వో కార్యాలయానికి చేరుకున్న వాసుబాబు, సునీల్‌కుమార్ యాదవ్

ఉంగుటూరు: వేలాది మంది వైఎస్సార్ సీపీ శ్రేణులు పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, ప్రజలు వెంట రాగా వైఎస్సార్ సీపీ పార్టీ అభ్యర్థి ఉంగుటూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు గురువారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ పార్టీ శ్రేణులను మరింత ఉత్సాహపరిచింది. 8.30 గంటలకు సరిపల్లిలో ర్యాలీ ప్రారంభమైంది. ప్రతి గ్రామంలో వాసుబాబుకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చి, గుమ్మడి కాయతో దిష్టి తీసారు. ఉంగుటూరుకు ర్యాలీ మధ్యాహ్నం 2 గంటలకు చేరుకుంది. అప్పటికే భీమడోలు, ఉంగుటూరు మండలాల పార్టీ శ్రేణులు నారాయణపురం సెంటరుకు వేలాది మంది చేరుకున్నారు. ఎమ్మెల్యే వాసుబాబు వెంట నిడమర్రు, గణపవరం మండలాల ప్రజలు పార్టీ శ్రేణులు ర్యాలీగా వచ్చారు. నారాయణపురం సెంటరుకు చేరుకోగానే రెట్టించిన ఉత్సాహంతో వాసుబాబు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌కు పార్టీ శ్రేణులు మహిళలు హారతులిచ్చి, పూలు చల్లి జేజేలు పలికారు. తీన్‌మార్ డప్పులు, బాణసంచా కాల్పుల సందడితో ఉంగుటూరు తహసీల్దారు కార్యాలయం వరకు రెండున్నర కిలో మీటర్లు పాదయాత్ర చేస్తూ చేరారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా అభిమానులు పార్టీ శ్రేణులు, మహిళలు ఆయన వెంట పాదయాత్రలో పాల్గొన్నారు. నిడమర్రు మండలం తోకలపల్లి, బైనేపల్లి వంటి మారుమూల ప్రాంతాల నుంచి, కొల్లేరు లంక గ్రామాల ప్రజలు ప్రధానంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఉంగుటూరులో పార్టీ మండల అధ్యక్షుడు మరడ మంగరావు తోపాటు పార్టీ శ్రేణులు వాసుబాబుకు ఘన స్వాగతం పలికారు. ఉంగుటూరు జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి పాల్గొన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి తదితరులు వాసుబాబుతో కాలినడకన ఉంగుటూరు చేరారు. ఎమ్మెల్యే వాసుబాబు నామినేషన్‌కు ముందు ఉంగుటూరు గ్రామదేవత చల్లాలమ్మను దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ, రాష్ట్ర వైఎస్సార్ సీపీ పార్టీ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి నౌడు వెంకటరమణ, టీటీడీ దేవస్థానం మెంబరు గాదిరాజు సుబ్బరాజు, ఎమ్మెల్సీ కవరు శ్రీనివాసు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పెనుగొండ బాలకృష్ణ, సందక రాంబాబు, వీవర్స్ జిల్లా అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యనారాయణ, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, నాలుగు మండలాల పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



గణపవరం: నామినేషన్ వేయడానికి వెళ్తున్న వాసుబాబు పక్కన మాజీమంత్రి రంగనాథరాజు, టీటీడీ సభ్యుడు సుబ్బరాజు

జన ప్రభంజనం

గణపవరం: ఉంగుటూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా గురువారం నామినేషన్ వేయడానికి వెళ్లిన ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు వెంట జనం ప్రభంజనంలా కదిలారు. గణపవరం శివారు ఐస్ ఫ్యాక్టరీ వద్ద నుంచి ప్రదర్శనగా నారాయణపురం తరలివెళ్లారు. గణపవరం, నిడమర్రు మండలాల నుంచి గ్రామాల నుంచి వందల సంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావడంలో గణపవరంలోని ప్రధాన రోడ్డు జనంతో కిక్కిరిసింది. యువకులు మోటార్ సైకిళ్లకు పార్టీ పతాకాలు కట్టి, చేతిలో జగన్, వాసుబాబు ఫ్లెక్సీలను చేతపట్టి నినాదాలతో హోరెత్తించారు. ర్యాలీ 9.30 గంటలకు ప్రారంభమైంది. మాజీ మంత్రి చెరుకువాడ రంగనాథరాజు, టీటీడీ సభ్యుడు గాదిరాజు సుబ్బరాజు, ఎంపీపీలు అర్ధవరం రాము, ధనుకొండ ఆదిలక్ష్మి, జెడ్పీటీసీలు దేవారపు సోమలక్ష్మి, కోడే కాశి, మండల పార్టీ కన్వీనర్లు దండు రాము, సంకు సత్యకుమార్, పార్టీ జిల్లా నాయకులు నడింపల్లి సోమరాజు, మాదేటి సురేష్, కాకర్ల శ్రీను తదితరులు ప్రత్యేక వాహనంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ప్రదర్శనలో పాల్గొన్నారు. బువ్వనపల్లిలో భారీ బాణసంచా కాల్చారు. దాదాపు 20వేల మంది పైగా గణపవరం, నిడమర్రు మండలాల నుంచి ప్రదర్శనలో పాల్గొన్నారు. యువకులు, మహిళలు భారీగా తరలిరావడం విశేషం. గణపవరం, నిడమర్రు మండలాల వైఎస్సార్‌సీపీ బాధ్యులు, ఎమ్మెల్యే సోదరులు పుప్పాల చినబాబు, పుప్పాల కన్నబాబుతో పాటు రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఉంగుటూరు: నారాయణపురం సెంటరుకు చేరిన ర్యాలీ



నిడమర్రు: కూడలిలో భారీ గజమాలతో వాసుబాబుకు స్వాగతం పలుకుతున్న జెడ్పీటీసీ కొడే కాశి



నిడమర్రు: బువ్వనపల్లి ఇందిరమ్మ కాలనీ నుంచి ర్యాలీగా వెళుతున్న పార్టీ శ్రేణులు



ఉంగుటూరు: చల్లాలమ్మను దర్శించుకుంటున్న వాసుబాబు

భారీ గజమాలలు, మహిళల హారతులతో ఘన స్వాగతం

నిడమర్రు: ఉంగుటూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు గురువారం దాఖలు చేసిన నామినేషన్‌కు అశేష స్పందన లభించింది. పార్టీ శ్రేణులు, జగన్, వాసుబాబు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై నామినేషన్‌కు తమ మద్దతు తెలిపారు. గణపవరం నుంచి బొబ్బిలి వంతెన మీదుగా బువ్వనపల్లి చేరుకున్న వాసుబాబు ర్యాలీకి నిడమర్రు మండల నేతలు ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా భారీ గజమాలలు, మహిళలు హారతులతో జోరుగా .. హుషారుగా కొనసాగింది. ఎమ్మెల్యే వాసుబాబుతోపాటు, టీటీడీ బోర్డు సభ్యులు గాదిరాజు వెంకట సుబ్బరాజు ఉన్నారు. నిడమర్రు సెంటర్‌లో జెడ్పీటీసీ కోడే కాశి ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో భారీ గజమాలను వాసుబాబుకు వేసి అభిమానాన్ని చాటుకున్నారు. నిడమర్రు పందికోడు వంతెన నుంచి సీతారాంపురం మీదుగా ఉంగుటూరు మండలం చేరుకుంది. తీవ్ర ఎండను, వడగాల్పులను సైతం లెక్క చేయకుండా మండలంలోని 16 గ్రామాల నుంచి సుమారు 12 వేల మంది ఈ ర్యాలీలో భాగస్వామ్యులైనట్లు మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు.

ఉత్సాహంతో తరలి వెళ్లిన శ్రేణులు

భీమడోలు: వాసుబాబు నామినేషన్ ర్యాలీకి పోలసానిపల్లి సర్పంచ్ షేక్ రహీమాబేగం, ఎంపీటీసీ అంబటి దేవీ ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ నుంచి వేలాదిగా ఉత్సాహంగా మండలం నుంచి 3,500 మంది బైక్‌లపై యువకులు, 300 ఆటోల్లో మహిళలు తరలివెళ్లి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గుండుగొలను ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో గుండుగొలను నుంచి భారీగా ఆటోలు తరలి వెళ్లాయి. భీమడోలు, గుండుగొలను, పూళ్ల, సూరప్పగూడెం, అంబర్‌పేట, ఆగడాలలంక, చెటున్నపాడు, కోరుకల్లు, రత్నాపురం, లక్ష్మీపురం, కోడూరుపాడు, దుద్దేపూడి నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మండల ఇన్‌చార్జి పుప్పాల కార్తీక్, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ కందులపాటి రాజీలు, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వగ్వాల అచ్యుతరామారావు, ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఎఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు పాము సునీతామాన్‌సింగ్, ఆర్‌బీకేల పసుపులేటి సత్యనారాయణ, మండల యూత్ కన్వీనర్ మద్దుల రాజా పాల్గొన్నారు.



ఉంగుటూరు: నారాయణపురంలో ప్రజలకు అభివాదం చేస్తున్న వాసుబాబు, చిత్రంలో మాజీ మంత్రి చెరుకువాడ రంగనాథరాజు



ఉంగుటూరు: నారాయణపురంలో వాసుబాబు, సునీల్‌కుమార్‌కు గుమ్మడి కాయతో దిష్టి తీస్తున్న మహిళలు



ఉంగుటూరు: జాతీయరహదారిపై ఉంగుటూరు - నారాయణపురం మధ్య మోటారుసైకిళ్ల ర్యాలీ



భీమడోలు :పోలసానిపల్లి నుంచి తరలిన వెళ్లిన నాయకులు

సంక్షేమాభివృద్ధికి మద్దతుగా నిలవాలి





వట్లూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగనన్నకు ప్రజలు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కోరారు. పెదపాడు మండలంలోని వట్లూరులో గురువారం ఉదయం ఆయన జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సాయంత్రం కలపర్రు, వేంపాడు, కొక్కిరపాడు గ్రామాల్లో అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు చేసిన మేలును వివరించి ఓట్లు అభ్యర్థించారు. పలు చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, కలపర్రు సర్పంచ్ వట్రపు విష్ణుతులసి, కోటిరెడ్డి, బోధవరపు వెంకటేశ్వరరెడ్డి, రావులపాటి బోసు రెడ్డి, ఎంపీటీసీ కంభాల నాగరాజు, కొక్కిరపాడు సర్పంచ్ మరీదు రెడ్డియ్య, ఎంపీటీసీ వీరంకి బుజ్జి, గూడవల్లి కిరణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

26న అభ్యర్థుల సమక్షంలో నామినేషన్ల పరిశీలన

జాయింట్ కలెక్టర్, ఆర్వో లావణ్యవేణి

దెందులూరు: దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గానికి 18 మంది అభ్యర్థులు, 29 నామినేషన్లు దాఖలయ్యాయని అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ బీ లావణ్యవేణి అన్నారు. గురువారం సాయంత్రం ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నుంచి కొఠారు అబ్బయ్యచౌదరి, కొఠారు రామచంద్రరావు, ఇండియన్ కాంగ్రెస్ నుంచి ఆలపాటి నర్సింహమూర్తి, బహుజన సమాజ్ పార్టీ నుంచి నేతల రమేష్‌బాబు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి ఆముదాలపల్లి ప్రసాద్, టీడీపీ నుంచి చింతమనేని సాయినవ్యశ్రీ, చింతమనేని ప్రభాకర్ నామినేషన్లు దాఖలు చేశారన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా నూతి రవీంద్ర, నూతి నాగరాజు, పచ్చిగోళ్ల జాన్ ధర్మరాజు, చెరుకూరి శ్రీరామ్‌కుమార్, మల్లెపూడి అశోక్‌కుమార్ చౌదరి, పల్లి రమేష్, అలగా రవికుమార్, పెరిశెట్టి శివనాగరామ ప్రసాద్, కొనకళ్ల శ్రీనివాసరావు, ఇండియన్ కాంగ్రెస్ తరపున ఆలపాటి రేవతి వెంకట చౌదరి, జనసేన పార్టీ తరపున చిలుకూరి ప్రభాకరరావు నామినేషన్లు దాఖలు చేశారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు దాఖలైన అన్ని నామినేషన్లను 26న ఉదయం 11 గంటలకు అభ్యర్థుల సమక్షంలో దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పరిశీలన చేస్తారన్నారు. 29న మధ్యాహ్నం 3 గంటలలోపు నామినేషన్ ఉపసంహరించుకునేవారు రిటర్నింగ్ అధికారికి సంబంధిత పత్రాలు అందజేయాలన్నారు.

16 మంది అభ్యర్థులు 24 నామినేషన్లు

ఉంగుటూరు: నామినేషన్లు ముగిసే సరికి 16 మంది అభ్యర్థులు 24 నామినేషన్లు వేశారని ఉంగుటూరు ఎన్నికల రిటర్నింగు అధికారి ఖాజావలి వెల్లడించారు. గురువారం ఆయన మాట్లాడుతూ నామినేషన్ వేసినవారిలో వైఎస్సార్ సీపీ నుంచి పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు), ఆదివల్లి రమణి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి పాతపాటి హరికుమార్‌రాజు, పిరమిడ్ పార్టీ నుంచి పెరుమాళ్ల మురళీకృష్ణ, ఇండియన్ లేబర్ పార్టీ నుంచి కనికెళ్లి మురళీకృష్ణ, జనసేన పార్టీ నుంచి పత్సమట్ల ధర్మరాజు, బహుజన సమాజ్ పార్టీ తరపు బుంగా ఏసు, జాతీయ జనసేన పార్టీ నుంచి పెదపూడి ధర్మరాజు, నవరంగ కాంగ్రెస్ నుంచి పాట్ల ధర్మరాజు, స్వతంత్ర అభ్యర్థులుగా పుట్టా కుమార్, నాగం రాంబాబు, నేకూరి ఆశీర్వాదం, పత్సమట్ల భీమరాజు, పుప్పాల శ్రీనివాసరావు, బాతు నాగేశ్వరరావు, నల్లమిల్లి శంకరరావు నామినేషన్లు వేసినట్లు ఆర్వో వివరించారు.

జగన్ హయాం.. పండుగలా వ్యవసాయం

- రైతు భరోసాతో రూ.20 కోట్లు
- బ్యాంకు రుణాల నుంచి రూ.2.50 కోట్లు
- యంత్రాల సబ్సిడీ రూ.35.66 లక్షలు
- ఏలూరు రూరల్ గ్రామాల్లో 2,226 మందికి లబ్ధి



పాలగూడెంలో వరి దిగుబడిని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి అబిబ్‌బాషా

ఏలూరు రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయం పండుగైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వ్యవసాయ రంగంలో తెచ్చిన మార్పులు రైతులను అప్పుల ఊబి నుంచి గట్టెక్కించాయి. సబ్సిడీపై అందించిన యంత్రాలు సాగుదారులకు దన్నుగా నిలిచాయి. రైతులకు సకాలంలో రుణాలు మంజూరు చేశారు. వైఎస్సార్ రైతు భరోసా, కౌలురైతు గుర్తింపు కార్డుల ద్వారా పంట రుణాలు అందించడంతో ఏలూరు రూరల్ మండల గ్రామాల్లో సాగు విస్తీర్ణం పెరిగింది. మల్కాపురం, వెంకటాపురం, మాదేపల్లి, పోణంగి, జాలిపూడి, చాటపర్రు, కాట్లంపూడి, లింగారావుగూడెం, కోటేశ్వరదుర్గాపురం, చొదిమెళ్లలో ఏటా రైతులు 7,762 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. ఖరీఫ్, రబీ కలిపి మొత్తంగా ఏడాదికి సరాసరి 10 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. రైతులు లాభాల బాట పట్టారు. ఈ ఐదేళ్లలో ప్రభుత్వం వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా రూ.20 కోట్లు అందించింది. టీడీపీ అధినేత చంద్రబాబు వ్యవసాయం దండగ అంటే, సీఎం జగన్ వ్యవసాయాన్ని పండుగ చేసి చూపారని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సబ్సిడీపై యంత్ర పరికరాలు, విత్తనాలు

ఏలూరు మండల రూరల్ గ్రామాల్లోని 2,226 మంది రైతులకు ప్రభుత్వం హక్కుపత్రాలు (సీసీఆర్‌సీ) అందించింది. వీరిలో 820మంది రైతులకు ప్రభుత్వమే సొంత పూచీకత్తుతో పలు బ్యాంకుల ద్వారా రూ.2.50 కోట్లు పంట రుణాలు అందించింది. వైఎస్సార్ రైతు భరోసా పథకంలో 2,200 మంది రైతుల వ్యక్తిగత ఖాతాల్లో సుమారు రూ.20 కోట్లు జమైంది. వ్యవసాయ యాంత్రీకరణ పేరుతో రైతులను సంఘాలుగా ఏర్పాటుచేసి పలు రకాల యంత్రాలను సబ్సిడీపై అందించారు. 2021-22, 2022-23 సంవత్సరాల్లో మొత్తంగా 12 గ్రూపుల్లో పదుల సంఖ్యలో రైతులు రూ.35.66 లక్షల సబ్సిడీ పొందారు. ఇందులో ట్రాక్టర్లు, పిచికారీ యంత్రాలు, టార్పాలిన్లు ఉన్నాయి. ఆర్బీకేల ద్వారా రైతులకు 140 క్వింటాల నాణ్యమైన వరి విత్తనాలు రైతులకు కేజీకి రూ.5 చొప్పున సబ్సిడీపై రైతులు పొందారు. రైతులు రూ.21.81 లక్షలు ఖరీదు గల విత్తనాలు కొనుగోలు చేశారు. నాణ్యమైన 1061, 1318, స్వర్ణ రకాల విత్తనాలు అందుకోవడం వల్ల రైతులు అధిక దిగుబడి సాధించారు.



మల్కాపురం పంట చేలో డ్రోన్ ద్వారా పిచికారీ చేస్తున్న దృశ్యం (ఫైల్)



చొదిమెళ్ల ఆర్బీకే కేంద్రంలో రైతులకు ఎరువులు అందిస్తున్న సిబ్బంది (ఫైల్)

40 బస్తాల దిగుబడి సాధించాం



వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వ్యవసాయానికి మంచి సాయం అందించింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన రైతు భరోసా పథకం, కౌలురైతు కార్డుల ద్వారా రుణాలు పెట్టుబడికి ఎంతో ఉపయోగపడ్డాయి. ఆర్బీకే నుంచి సకాలంలో విత్తనాలు, ఎరువులు సైతం తెచ్చుకున్నాం. కష్టకాలంలో ఆదుకుంది. ఏటా ఎకరానికి 40నుంచి 45 బస్తాల దిగుబడి సాధించాం. చాలా సంతోషంగా ఉంది.

– వేమూరి మెహర్‌బాబా, చొదిమెళ్ల

యాంత్రీకరణపై అవగాహన



రైతు భరోసా కేంద్రాల వల్ల సిబ్బంది నేరుగా క్షేత్ర స్థాయిలో రైతుల సమస్య లు తెలుసుకుని పరిష్కరించారు. డ్రోన్స్, యంత్రాలతో వ్యవసాయానికి సాంకేతికత తోడైంది. డ్రోన్ల ఉపయోగంపై రైతులకు శిక్షణఇచ్చాం. వ్యవసాయ రంగంలో ప్రభు త్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. సాగు లాభదాయం కావడంతో వ్యవసాయంపై రైతుల ఆలోచనల్లో మార్పు వచ్చింది.

– ఎ.జీవనసంధ్య, ఎంఏఓ

ప్రకటన

కృష్ణా జిల్లా, విజయవాడ, సత్యనారాయణపురం, [illegible] సెం: 28-24-52, [illegible] గారి కుమారుడు [illegible] దినం 16-10-2018న తెలంగాణ రాష్ట్రము, హైదరాబాద్, [illegible] 24-06-2020న [illegible] 22-04-2024 [illegible] 16-10-2018న [illegible] ఏలూరు జిల్లా (గతంలో పశ్చిమ గోదావరి జిల్లా) ఏలూరు రూరల్ ఏరియా, పెదపాడు మండలం, కలపర్రు గ్రామంలోని [illegible]

ఆర్.ఎస్.నెం. 100/1లో యం 3.44 సెంట్లు,
ఆర్.ఎస్.నెం. 102/8లో యం 0.88 సెంట్లు,
ఆర్.ఎస్.నెం. 108లో యం 15.51 సెంట్లు,
ఆర్.ఎస్.నెం.109/2లో యం 1.22 సెంట్లు,
ఆర్.ఎస్.నెం. 110/1లో యం 2.69 సెంట్లు,
ఆర్.ఎస్.నెం. 111/1లో యం 0.38 సెంట్లు,
ఆర్.ఎస్.నెం. 115/1లో యం 1.70 సెంట్లు [illegible]

సం/- సి.వి.ఆదర్శకుమార్, లాయర్
డోర్ నెం: 1-64-6, ఫ్లాట్ నెం. 401, [illegible], మంగళగిరి, గుంటూరు జిల్లా-522503, ఆంధ్రప్రదేశ్, సెల్: 7207607000
ఏలూరు, తేది: 24-04-2024